# సహృదయత

- తనికెళ్ళ కల్యాణి

"అమ్మలూ!" వర్ధనమ్మ పిలిచింది.

మాసపత్రిక తిరగేస్తున్న ప్రత్యూష తల్లివైపు వచ్చింది.

ఆవిడ పక్కలో చోటు చేసుకుని కూర్చుంది. వర్ధనమ్మ విషయం చెప్పడమా మానడమా అన్నట్లు మౌనం వహించింది.

ప్రత్యూషకి తల్లి అంటే ఎంత ప్రేమో పిలుపులో తొణికిసలాడింది.

"ఏమిటమ్మా చెప్పు?" ప్రత్యూష చెదిరిపోయిన తల్లి జుట్టు సవరించింది.

"రేపు న్యూ ఇయర్ డే కదా" ఆవిడ నెమ్మదిగా అంది.

ప్రత్యూష చిక్కిన తల్లి చేయి పట్టుకుంది. ఆవిడ చేతికున్న నాలుగు బంగారు గాజులు ముందుకు పడిపోతున్నాయి. వడలిన చేతిపై నరాలు బయటకి కన్పిస్తున్నాయి.

ప్రత్యూష బరువుగా నిట్టూర్చింది. తండ్రి పోయి మూడేళ్లు అవుతోంది. ఆయన పోయిన దిగులు అమ్మని ఎంతగా కృంగదీసింది. దానికి సాయం పులి మీద పుట్రలాగ...

"మైగాడ్! శివా! మీ అమ్మగారు చూసావా ఎలా అయ్యారో! ఆవిడను మనం అమెరికా ఎలా తీసుకువెళతాం? బాబు, పాప చిన్నవాళ్లు కదా. ఎలా? ఆవిడ మనకి చేయడం కాదు, మనమే ఆవిడకి చేయవలసి వచ్చేలాగ ఉంది కదూ" మరదలు ప్రియ తమ్ముడితో అన్న మాటలు ఆమె చెవిలో గింగురుమన్నాయి.

అమ్మ మనసు బహు సున్నితం. నాన్నగారు ఆ సున్నితత్వాన్ని అలాగే కాపాడుతూ వచ్చారు. అసలు అమ్మకి ఆభరణం అదేనేమో మరి!

"వర్ధనీ! నాకు నీకు లేదు ఈ డబ్బు పిచ్చి. మన శివకి ఎలా వచ్చిందంటావు?" తండ్రి బాధగా తల్లిని అడగడం ప్రత్యూషకి గుర్తుకువచ్చింది.

వర్ధనమ్మ ఏం జవాబు చెబుతుంది. తల క్రిందకి వాలిపోయింది. తన తల్లే కాదు ఏ తల్లయినా బిడ్డల విషయంలో అంతే!

"బాబూ శివా! నాన్నగారు, నేను ఉండలేమురా! స్టేట్స్ వెళ్లే ఆలోచన మానేయ్. హాయిగా బెంగుళూరులోనో, హైదరాబాద్‌లోనో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా స్థిరపడు" వర్ధని తన ఒడిలో పడుకున్న కొడుకు జుట్టు ప్రేమగా నిమురుతూ ఎన్నిసార్లు తన మనసు కొడుకు ఎదుట పరిచిందని!

"మాకు అక్క, నువ్వు రెండు కళ్లురా! మీరిద్దరూ మాకు కళ్లెదురుగా ఉంటే చాలు. ఆ తృప్తి ముందు నువ్వు ఎన్ని డాలర్లు ఇచ్చినా తక్కువేరా" తండ్రి మనసు విప్పి చెప్పాడు.

"తమ్ముడూ! అమ్మ, నాన్నగారు చెప్పింది అక్షరాలా సత్యం. అందరం హాయిగా ఉందాం. అమ్మ, నాన్న మనం దూరమైతే భరించలేరురా" ప్రత్యూష చిలక్కి చెప్పినట్లు చెప్పింది.

శివ చెవులకు ఏ మాటలూ ఎక్కలేదు. ప్రియ, ఆమె కలలు మాత్రమే మనసులో నిలిచాయి. ఏ ఆరునెలలో, ఏడాదో అక్కడికి వెళ్లి ఉద్యోగం చేసి కావాల్సిన డబ్బు సంపాదించుకుని ఎందరు త్వరగా వచ్చేయడంలేదు. శివ సంగతి అట్లాకాదు. అక్కడే ఉద్యోగంతో ఉండాలి. అతగాడు అక్కడ ఉండిపోవాలనుకున్నాడు. అతడి పిల్లలకు ఆ దేశపు పౌరసత్వం కావాలి. గ్రీన్‌కార్డు వాళ్లకి సంపాదించాలి. భవిష్యత్తు ముందు మరేవీ కనిపించడం లేదు.

రిటైరవకుండానే తండ్రి మరణించాడు. మరి ఆ మనసులో ఏం దిగులు పడ్డారో ఏమిటో?

"అమ్మలూ! అమ్మను ఏ పరిస్థితుల్లోనూ వదలవు కదూ"

ఆయనకి సమాధానం తన అశ్రునయనాలు, కంపిస్తున్న తన చెయ్యి.

అమ్మనాన్నలు అనురాగంతో నిర్మించుకున్న ఇల్లు... అందుకే భర్తకి ఇష్టం లేకపోయినా ఒప్పించి ఇక్కడే ఉండిపోయింది.

తను, భర్త, బబ్లూ ఉన్నా అమ్మ మనసు నిండా ఒంటరితనమే. పెదవి విప్పదు, తన బాధ చెప్పదు.

"ఏదో పుట్టి మునిగిపోయినట్లు ఎందుకు ఆవిడ అలాగ పేషెంటైపోతారు? వాడు నాలుగు రాళ్ళు సంపాదిస్తున్నాడు. ఈ రోజుల్లో తమ పిల్లలు స్టేట్స్‌లో ఉన్నారని ఎంతో గొప్పగా తల్లితండ్రులు చెప్పుకుంటారు. మీ ధోరణి నాకర్థమవదు" భర్త రామకృష్ణ గొణిగినప్పుడు ప్రత్యూష పలుచగా నవ్వుతుంది.

"చూడండి. మీ ధోరణి కూడా అందరికీ అర్థమవదు. మీకు డబ్బంటే ప్రేమ. డాక్టర్‌గా మీరు అవసరానికి మించి సంపాదించడంలేదూ? మా డాడీ ఆయన ఫ్రెండ్‌నే చూసారుగానీ మీ గుణాలు బాగా స్టడీ చేస్తే నన్ను ఇచ్చి పెళ్లి చేసేవారు కాదు" ప్రత్యూష నవ్వుతూ అన్నా రామకృష్ణకి ఆ మాటలు చురుక్కుమంటాయి.

రామకృష్ణ తండ్రి స్నేహితుడు ప్రత్యూష తండ్రి.

"అదికాదు ప్రత్యూషా! మనం ఉండి చూసుకోవడం లేదా? ఇంకా ఎందుకు దిగులని నా ఉద్దేశ్యం?" అతడు తన వాదన సమర్థించుకోచూసాడు. ఆవిడ దిగులు అర్థరహితం అంటాడు.

ప్రత్యూష తల్లికి వందసార్లు చెప్పదు. మాటలు చెప్పడంకన్నా తన క్రియతో ఆవిడకి నమ్మకం కలిగించాలని ఆమె ఉద్దేశ్యం. బిడ్డల అండ ఉంటే వార్ధక్యం పెద్దలను భయపెట్టదు.

"అమ్మా! నాలో నాన్నగారిని చూసుకో. అందరూ నన్ను ఆయన పోలికే అన్నప్పుడు నీ కళ్ళు గర్వంతో మెరిసిపోయేవికదా. నాన్నగారి వారసురాలిగా ఉద్యోగం, నాన్న కట్టిన ఈ ఇంట్లో నా ఉనికి, నా భావాలు నీకు ఆయన వారసురాలిగా నన్ను చూపడంలేదా?" ప్రత్యూష చిన్నపిల్లలాగా తల్లి చేయి పట్టుకుని అడిగినప్పుడు కళ్లల్లో సుళ్ళు తిరుగుతున్న నీటిని ఆవిడ ఆపుకోలేకపోయేది.

ప్రత్యూష ఆలోచనలో పడిపోవడం చూసి వర్ధనమ్మ నిట్టూర్చింది.

"అమ్మలూ! తమ్ముడు పండక్కి వస్తానన్నాడు కదూ" ఆవిడ కళ్ళు కేలండర్‌వైపు చూసాయి. ఇంకా పదిరోజులు గడవాలి.

"నీవు వేసే ముగ్గు జాగ్రత్తగా వేయి" వర్ధనమ్మ తన అలవాటుకు విరుద్ధంగా ఈసారి కూతురికి చెప్పింది.

ప్రత్యూష తల్లి మనసు అర్థమైనట్లు నవ్వింది. తను ఈ రాత్రి ఇంటి ముంగిట ఒక ప్రక్కగా వేసే కొత్త సంవత్సరపు ముగ్గు, వ్రాసే 'జీజ్జు క్యూఖ ఔఔకోళతీ కూఖ్హా2006' అన్నవన్నీ తన తమ్ముడు వచ్చి చూడాలని అమ్మ కోరిక. చిన్నతనం నుండీ తమ్ముడు, తను చేసే సందడి అది.

అమ్మకి, తమకి తెలియని కోరికలు లేవుకదా.

పోలిక తండ్రిది, సున్నితత్వం తల్లిది వచ్చా యేమో! అందుకే తను అమ్మ మనసు గ్రహించగ లిగింది.


"అయిందా మీ అమ్మగారి పరిచర్య" భర్త తను పడక గదిలో ప్రవేశించినప్పుడు కినుకగా అంటాడు.

"ఊ.. ఇప్పుడు భర్తగారి పరిచర్యలు ప్రారంభం. ఔనుగానీ... మీరు, నేను ఎన్ని సంవత్స రాలైనా ఇలాగే ఉంటాం. మా అమ్మ అలా కాదుగా. వార్థక్యం రాకపోయినా దిగులుతో దారపుపోగులా ఉన్న ఆవిడతో వంతేమిటి? నాకు మీరే బబ్లూ కన్నా చిన్నపిల్లాడిలాగా కన్పిస్తున్నారు" ప్రత్యూష అతడి ముక్కు పట్టుకుని ఊపుతూ అంటున్న ప్పుడు అతడు మౌనం వహించేవాడు.

ప్రత్యూష నవ్వి "అదేమిటి? మీరు అలవాటుకి విరుద్ధంగా మాట్లాడకుండా ఉండడం...ఏదో ప్రవం చవింతలా ఉంది సుమా. ఒకసారి నన్ను గిల్లండి" అంది.

రామకృష్ణ నవ్వేసాడు. ప్రేమగా భార్య చుబుకం పట్టి "ప్రత్యూషా! నువ్వు అందరినీ ప్రేమి స్తావు. అది తెలిసినా అప్పుడప్పుడు..."

"మీకే ప్రాధాన్యతని ఇవ్వాలనుకుంటారు" ఆమె భర్త పూర్తి చేయలేనిది పూర్తి చేసింది. "సమ యమంతా మీతో గడపాలి. మిమ్మల్ని చూస్తే



**ఆంధ్రభూమి దినపత్రిక ఉగాది పోటీలో ఎంపికైన కథ**

నాకు ఒకటి అర్థమైపోయింది''

రామకృష్ణ ఆసక్తిగా అడిగాడు "ఏమిటి?"

"మీరు మనిషి బాగానే ఎదిగారు. మనసే బబ్లూలా ఉండిపోయింది'' ఆమె తను చెప్పాలనుకున్నది అలాగే ధ్వనింపజేస్తుంది.

"ఏయ్ నన్నే అంటావా?'' అతడు మాట్లాడడానికి ఆమె మరి అవకాశం ఇవ్వలేదు. మధురమైన ఆ క్షణాలను అతడూ వదులుకోదలుచుకోలేదు.

మధ్యరాత్రి బాగా దాహం వేయడంతో రామకృష్ణకి మెలకువ వచ్చింది. లేచి మంచినీళ్ళు త్రాగి వచ్చి పడకమీద వాలాడు.


ప్రత్యూష ఆదమరచి నిద్రపోతోంది. ఎంతో నైపుణ్యంగల, శిల్పి చెక్కిన అందమైన శిల్పంలాగుంది. ఎంత అరుదైన అందం? తను దీనికే మంత్రముగ్ధుడయ్యాడు.

ఈ అందం వెనుక ధృడమైన వ్యక్తిత్వం ఉందని అప్పుడు తెలియలేదు. తన తండ్రి ఆ వ్యక్తిత్వం చూసే ఈ పిల్ల కోడలు కావాలనుకున్నాడు.

## నవ్వే చాలు



ఆమె నగుమోమును చూస్తే ఎలాంటివారైనా డంగై పోవాల్సిందే. ఆమె స్నేహ!. కొంత మంది హీరోయిన్స్ ఒక హీరో సరసన నటిస్తే మళ్లీ అదే హీరోతో నటించడం రివాజైపోయింది. శ్రీకాంత్‌తో కలిసి 'రాధాగోపాళం'లో నటించిన స్నేహ ఇప్పుడు మళ్లీ శ్రీకాంత్‌తో 'ఏవండోయ్ శ్రీవారు'లో నటిస్తోంది. బాయ్ ఫ్రెండ్ వ్యవహారాన్ని పక్కన పెడితే ఇప్పటికే శ్రీరామదాసులో నటించి అందర్నీ అలరించిన స్నేహ తెలుగులో నెంబర్‌వన్ అంటున్నారంతా. ఈ సంగతే అడిగితే నవ్వి ఊరుకుంటోంది.




సున్నితమైన ఆ చేతులు ఎందరినైనా సేదతీర్చగలవు. మధువులొలికించే ఆ మాటలు ఎందరి వెతలనైనా మటుమాయం చేస్తాయి. చిరునవ్వుతో హాయిని పంచే గుణం ఎందరికి భగవంతుడు ఇస్తాడు?

అతడు నిట్టూర్చాడు.

"చూడండి...మా మరదలిని ఆదర్శంగా ఎప్పుడూ చెప్పకండి. తాత్కాలిక ఆకర్షణలవైపు తను పరుగులు పెడుతూ మా తమ్ముడిని పరుగులు పెట్టిస్తోంది'' ప్రత్యూష ఆగింది. తను అన్న మాటలకి ప్రత్యూష సమాధానం అది.

తన మెదడులో ఏదో పురుగుంది. మగవాడిననే అహంకారమా? తన అడుగులకే భార్య మడుగులొత్తాలనే స్వార్థమా? భర్త, పిల్లలు అనే చట్రంలో బిగించాలన్న ప్రయత్నమా తనది. ఆమె పరిధి నిర్ణయించాలని తన తాపత్రయమా?

ఒకసారి తను నవ్వుతూ అన్నాడు "మీ మరదలు చూడు. చిన్నదైనా భర్తను ఎలా గుప్పిట్లో పెట్టుకుందో? తన దేశం తన తల్లి కూడా నీ తమ్ముడికి గుర్తుకు రావడంలేదు''

ప్రత్యూష ఇంటి బాధ్యత వహించడం తనకిష్టంలేదా? రామకృష్ణ తనని తాను విమర్శించుకున్నాడు. అబ్బే...ప్రత్యూషలాంటి సమర్థమైన ఇల్లాలు తనకి కావాలి. కానీ ఆ సమర్థత తనవరకే పరిమితమవ్వాలి. ఎవరికీ అందులో భాగం ఉండకూడదు.

తనను చూడాలి. తన బిడ్డను లాలించాలి. తనవారినందరినీ ప్రేమించాలి. కానీ...ఆమె ప్రేమలో కన్నవారికి, సోదరుడికి భాగం పంచడం... తను మింగలేకపోతున్నాడేమో? అంతేనా? ఏమో!

ప్రత్యూష మనసులో ఏదీ దాచుకోదు. ఆమె కళ్లు మనిషిని శల్యపరీక్ష చేస్తాయి. మనసు లోపలి పొరలలోని విషయమైనా లాగుతుంది.

"చూడండి. తండ్రి ఆస్తిలో ఆడపిల్లలకి భాగం ఇవ్వాలని చట్టం తెచ్చారు. అప్పుడు మీలాంటివాళ్లంతా భార్యవైపు నుండి ఆస్తి దక్కుతుందని గొప్పగా సంతోషించారు. కానీ ఆ ఆస్తిలాగే తండ్రికి సంబంధించిన బాధ్యతలుంటాయని మర్చిపోయారా? తమ్ముడితోపాటు అమ్మ బాధ్యత నాపై ఉందికదా! మరదలిని చూసి నేను జాలిపడతాను. సకాలంలో ఏ పని అయినా చేయలేనప్పుడు మనిషికి బాధే మిగులుతుంది. నా తల్లి నన్ను పెంచింది. విద్యాబుద్ధులు నేర్పించింది. వివేకం వారసత్వంగా ఇచ్చింది. అవివేకం తప్పు చేయనీయదు. ఈ రోజుల్లో మగైనా, ఆడైనా ఒకటే. నేను ముందు పుట్టాను. అన్నీ తమ్ముడికన్నా ముందే అనుభవించాను. కనుక అమ్మ దగ్గర, నా జీవితం గడిపే గొప్ప వరం భగవంతుడు నాకు ప్రసాదించినందుకు ఆనందిస్తున్నాను. అమ్మ ఎవరికైనా అమ్మే'' ప్రత్యూష ఆత్మస్థైర్యంతో అన్న మాటలు అతడికి గుర్తుకొచ్చాయి.

***

"అమ్మలూ! నీ పని ఇంకా అవలేదా?'' వర్ధనమ్మ బయటనున్న కూతురిని పిలిచింది.

పనిలో నిమగ్నమైతే కూతురికి పరిసరాలు, సమయం తెలియవని ఆమెకు తెలుసు. అందుకే ఆ పిలుపు. శివకి తాము ఫోన్ చేయాలికదా. గ్రీటింగ్స్ చెప్పాలి. రామకృష్ణ బయటనుండి లోపలకి వెళ్లి అన్నాడు.

"మీ అమ్మలు పన్నెండు గంటలవరకు ముగ్గులు వేసేలాగే కన్పిస్తోంది. మీకు పాలుగానీ, హార్లిక్సుగానీ కావాలా? చెప్పండి తెస్తాను'' అంటున్న రామకృష్ణను ప్రేమగా చూస్తూ ప్రత్యూష ముగ్గు సామగ్రితో లోపలకు వచ్చింది.

"మీ అత్తగారితోపాటు మీకూ హార్లిక్సు మీ శ్రీమతిగారు తెస్తారు. ఈలోపు నా కళాఖండం చూసి రండి'' అని వాకిటవైపు ప్రత్యూష చూపించింది. భర్త చేతిలోని సెల్ ఆమెకు తృప్తినిచ్చింది.

★